## ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



5


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 18 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


# అన్ని వసతులతో అందుబాటులోకి
# లక్ష్మీ నరసింహసదన్

### సంక్షేమ శాఖ మంత్రి
### అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణంలో బస్ స్టాండ్ కు సమీపంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ సదన్ త్వరలోనే అన్ని వసతులతో భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ సదన్ లోని నిర్మాణ పనులను శుక్రవారం మంత్రి అడ్లూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మపురికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం రూ.5 కోట్ల అంచనాలతో ఐదేళ్ల క్రితం ప్రారంభించిన ఈ వసతి గృహ నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కోటి రూపాయలు మాత్రమే నిధులు విడుదల చేసిందని పేర్కొన్నారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీ లక్ష్మీ నరసింహ సదన్ నిర్మాణంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ప్రత్యేకంగా మాట్లాడి నిధులు విడుదల చేయించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. వసతి గృహ సముదాయాన్ని భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు రూ.2.24 కోట్లు విడుదల చేసినట్లుగా పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన రెండు అంతస్థులలోని గదుల్లో ఫర్నిచర్ ఏర్పాటు కోసం రూ.కోటి వెచ్చించినట్లు వివరించారు. సుదూర ప్రాంతాలనుండి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆరు వీఐపీ గదులతోపాటు 60 ఇతర గదులు భక్తులకు అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ సదన్ ఆకర్షణీయంగా ఉండేలా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. సదన్ ను పరిశుభ్రంగా ఉంచడానికి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ నియమించి దేవాదాయ,రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్,ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐ.రామయ్య, నాయకులు వేముల రాజేష్,చీపిరిశెట్టి రాజేష్,సంగ నర్సింహులు, జె.సుముఖ్,కౌన్సిలర్లు, మున్సిపల్,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాను
# నిరంతరం పర్యవేక్షించాలి

### ప్రతి నివాస ప్రాంతానికి శుద్ధి జలాలు సరఫరా : కలెక్టర్

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** వేసవి సీజన్ దృష్ట్యా తాగునీటి సరఫరాకై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని డోంకేశ్వర్, నందిపేట్, మాక్లూర్, ఆర్మూర్ మండలాల ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈలు, ఎంపీఓలు ఆర్మూర్ మున్సిపల్ కమీషనర్ ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా తీరుతెన్నులపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలంలోని ఆయా గ్రామాల వారిగా నీటి సరఫరా పరిస్థితిపై అందుబాటులోని నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతు పనులు తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. గత యేడాది వేసవిలో ఏయే ప్రాంతాలలో దాహార్తి సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆరా తీశారు. ఈసారి ఎల్‌నినో ప్రభావంతో సరిపడా వర్షాలు కురిసే అవకాశాలు లేవని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నందున, తాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. చుక్కనీరు కూడా వృధా కాకుండా చూడాలని, చివరి ప్రాంతాలు, ఎత్తైన ప్రదేశాలలోని నివాసాలకు సైతం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులుంటే ముందుగానే జిల్లా అధికారుల దృష్టికి తీసుకరావలని సకాలంలో పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ఎంపీఓలు, ఎఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్మూర్ సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డీఆర్‌డీఓ సాయన్న, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్‌రావు, ఆర్మూర్ మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వర్, మిషన్ భగీరథ ఈఈ రాకేష్, నియోజకవర్గ పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఎఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే
# ప్రమాదాల నివారణ సాధ్యం

### రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్
### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్‌పి మహేష్ బి గితే




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోని ఆర్టీసీ, విద్యాసంస్థలు, ఆటో, మున్సిపల్, ఇతర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్సపై శిక్షణ,

2

# రోడ్డు ప్రమాద బాధితులను..
# కాపాడితే పారితోషికం

### జగిత్యాల జిల్లా ఎస్‌పి
### అశోక్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే రహ్ వీర్ పథకం ద్వారా రూ.25,000 పారితోషికం ఇస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా "Arrive Alive" కార్యక్రమంలో భాగంగా




జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఫస్ట్ రెస్పాండర్స్‌కు సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న దుకాణాలు, హోటళ్లు, పంక్చర్ షాపులు, పెట్రోల్ బంకులు నిర్వహించే వ్యక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రమాదాలు జరిగినప్పుడు

2

## మంచరామి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహణ

ప్రజా పక్షం/సుల్తానాబాద్ : మంచరామి గ్రామంలోని సర్పంచ్ ఉప్పు లక్ష్మీ ఆధ్వర్యంలో, కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలుచేయించుకున్నారు.ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. నాగరాజు ఎండి జనరల్ ఫిజిషియన్, డా. తాహా ఎమ్మెస్ సర్జన్ పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.ఈ కార్యక్రమం సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, మార్కెటింగ్ హెడ్ కోట కర్ణాకర్, టీమ్ లీడర్లు హరీష్ మరియు సంజీవ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### తహసీల్దార్‌కు వినతి పత్రం

ప్రజాపక్షం/వీర్నపల్లి: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో ఉద్యోగుల జేఏసీ నాయకులు శుక్రవారం తహశీల్దార్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన ప్రధాన డిమాండ్లు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, జూన్ 2వ తేదీ నాటికి పీర్సీ అమలు పరచాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, హెల్త్ కార్డ్స్, పెండింగ్ డీఏలు, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం

ప్రజాపక్షం / చందుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్ల కిషన్, రమాదేవి లు శుక్రవారం భోజన విరామ సమయంలో చందుర్తి తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2023 కమిషన్ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందజేసి పెండింగ్ మెడికల్ బిల్లులు ఇవ్వాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని అంతం చేసి ఓపిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పిఆర్సిని జూన్ రెండు నుండి అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల 14 వేల కోట్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు, ఉపాధ్యాయులు గుడిమల్ల సురేష్, పుప్పాల శ్రీనివాస చారి, మోరె కుమార్ , రామస్వామి, ఉరడి మధుసూదన్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.



## బహిరంగ క్షమాపణ చెప్పాలి



ప్రజాపక్షం /ముస్తాబాద్ : పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని తెలంగాణ ఏర్పాటును భారత్‌పాక్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు అమరవీరుల త్యాగాలను, తెలంగాణ ఆత్మగౌరవాన్ని తీవ్రంగా కించపరచడమేనని ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భాను కుమార్ తీవ్రంగా ఖండించారు. 1200 మంది విద్యార్థుల బలిదానాలతో, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటం ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని మత విద్వేషాల కారణంగా జరిగిన దేశ విభజనతో పోల్చడం బీజేపీ అజ్ఞానం, విద్వేషపూరిత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. తెలంగాణలో ఓట్లు అడుగుతున్న బీజేపీ నేతలు, ఢిల్లీలో రాష్ట్ర గౌరవాన్ని అవమానిస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.నియోజకవర్గాల పునర్విభజన పేరిట దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం అంటే తెలంగాణ ప్రజలను అవమానించడమేనని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## టిజిఇ జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగుల పోరుబాట

ప్రజాపక్షం/చొప్పదండి: 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చొప్పదండి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. టిజిఈ జేఏసీ జిల్లా కో చైర్మన్ ముల్కల విజయ్ కుమార్, డిటిఎఫ్ రాష్ట్ర బాధ్యుడు కాని గంటి రాజమౌళి, పిఆర్‌టియు రాష్ట్ర బాధ్యుడు ఆనందలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల్లో డీఏలు చెల్లిస్తామని, ఆరు నెలల్లో రెండవ పిఆర్‌సిని అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ 30 నెలలుగా అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో సైతం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఎదురుచూపులే మిగిలాయన్నారు. పిఆర్‌సి కమిటీ కాలం పూర్తయినందున మరోసారి పొడిగించకుండా 51 శాతం ఫిట్‌మెంట్‌లో జూన్ రెండు లోపు అమలు చేయాలని , పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలన్నారు. పిఆర్‌టియు బాధ్యులు శ్రీనివాస చారి, వెంకటేశ్వర రావు, రాంరెడ్డి బాల్‌రెడ్డి, సముద్రాల అంజయ్య, టిపిటిఎఫ్ బాధ్యులు రామస్వామి, శ్రీనివాస్, ఉమాదేవి, టిఆర్‌టిఎఫ్ గంగాధర్, ఎల్లయ్య, పిఈటి అసోసియేషన్ బాధ్యులు శాంతికిరణ్, రవి, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ నుంచి అశోక్, శ్రీనివాస్, శ్రీకాంత్, వీరేశం, టిజివో, టిఎ



## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఐజిపి రమేష్ నాయుడు

ప్రజాపక్షం/వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర రైల్వే , రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఐజీపీకి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆయనకు స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్, ఎస్సైలు పాల్గొన్నారు. అలాగే ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు ఎన్. రాజేందర్, ఇతర ఆలయ ఉద్యోగులు హాజరయ్యారు.

## డిఎ, పిఆర్సీ అమలు చేయాలి

### మెట్‌పల్లిలో ఉద్యోగుల నిరసన

### బ్లాక్ బ్యాడ్జ్ ధరించి ఆందోళన

### ఆర్డీవోకు వినతిపత్రం సమర్పణ

ప్రజాపక్షం,/మెట్‌పల్లి : పెండింగ్‌లో ఉన్న డిఏ (డియర్నెస్ అలవెన్స్) బకాయిలను విడుదల చేయడంతో పాటు పీఆర్సీ (పే రివిజన్ కమిషన్) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీ.జి.ఇ.జే.ఏ.సి ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు శుక్రవారం బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ ఆందోళనలో ఉద్యోగులు పాల్గొని తమ డిమాండ్లను వెల్లడించారు. అనంతరం మెట్‌పల్లి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించి, పెండింగ్ డిఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పీఆర్సీ అమలుపై



ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన తెలంగాణ గెజిటెడ్ అధికారులు సంఘం (టి.జి.ఓ) జగిత్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఎల్లాల అంజిత్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ధరల నేపథ్యంలో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## చరిత్రను మార్చిన నాయకురాలు.. స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క

ప్రజాపక్షం/మెట్‌పల్లి : భారతదేశ రాజకీయాల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే అంశానికి సుదీర్ఘ చరిత్ర ఉందని పట్టణంలోని స్థానిక కళాశాలలకు చెందిన విద్యార్థినులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశం లో వారు మాట్లాడారు.1998లో ఉమ్మడి రాష్ట్రంలో మెట్‌పల్లి ఎమ్మెల్యేగా ఉన్న స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క ఆల్ ఇండియా ఉమెన్ లెజిస్లేటర్స్ ఫోరం స్థాపించి దేశవ్యాప్తం గా మహిళా రాజకీయ ప్రాతినిధ్యం కోసం బలమైన ఉద్యమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమె చేసిన దీర్ఘకాల పోరాటం దేశ రాజకీయాలపై గాఢ ప్రభావం చూపిందని, ఈ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు.లోక్సభలో ప్రస్తుతం అమలులోకి వస్తున్న 33 శాతం మహిళా రిజర్వేషన్ కూడా ఇటువంటి నాయకుల సుదీర్ఘ పోరాట ఫలితమేనని అన్నారు. దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఈ లక్ష్యం నెరవేరడం జ్యోతక్క దూరదృష్టి, ఉక్కు సంకల్పానికి నిదర్శనమని కొనియాడారు. ఆమె సిద్ధాంతాలు, ఆలోచన విధానం మహిళలకు, యువతకు,భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు.అనంతరం జ్యోతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. పి.ఎస్. రెడ్డి, పాపేష్,తాండ్ర నరసయ్య, సురభి కిషన్,మైనారిటీ నాయకులు ఎండి బెగ్,కాజా ఆసిఫ్,తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ సెంటర్ జాబ్ మేళా ద్వారా 62 మందికి ఉద్యోగాలు

### జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ (TASK) సెంటర్‌లో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా పూర్తయిందని జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 380 మంది అభ్యర్థులు హాజరయ్యారని, అందులో 62 మంది ఎంపిక కాగా, మరో 9 మంది షార్ట్‌లిస్ట్ అయినట్లు పేర్కొన్నారు.కంపెనీ వారీగా GPE 14,AJ Solutions 16,YSK 26,Airtel 6 ,షార్ట్‌లిస్ట్‌లో Varcus 4,Airtel 5, జాబ్ మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, సెంటర్ ఇంచార్జి కౌసల్య, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్స్, ఇతర కళాశాల ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

ప్రజాపక్షం/ముత్తారం : చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రణాళిక బద్ధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు కర్రు సురేష్, విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రఖండ అధ్యక్షుడు రావుల సతీష్ లు అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పెండ్యాల శ్రీనిధి ని మంథని విశ్వ హిందూ పరిషత్ నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు శుక్రవారం అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు పట్టుదల, ప్రణాళికతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు.శ్రీనిధి ప్రపంచస్థాయి పోటీతత్వాన్ని అలవరచుకోని విజయం సాధించాలని ఆకాంక్షించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు దొంతుల కుమార్, కృష్ణారెడ్డి, కేశవులు, విహెచ్పి సత్సంగ్ ప్రముఖు కొమురవెల్లి హరీష్ గుప్తా, ధర్మ జాగరణ సమితి నాయకుడు కనుకుంట్ల స్వామి. విహెచ్పి నాయకులు మాదాడి నరేందర్ రెడ్డి,కజ్జపు శ్యామ్,గుండా శ్రీనివాస్, కొమురవెల్లి తిరుపతి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రైతులకు సన్మానం

ప్రజాపక్షం/ముత్తారం : త్రిమూర్తుల సీడ్స్ కు చెందిన వరి వంగడాలను సాగు చేసి, అత్యధిక దిగుబడి సాధించిన పెద్ద పల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు రమేష్ గౌడ్ తో పాటు మరి కొంతమంది రైతులను శుక్రవారం సంస్థ ప్రతినిధులు మద్దెల దివాకర్, అమ్ము దేవేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ వంగడం ద్వారా ఎకరానికి ఆశించిన దానికంటే ఎక్కువ దిగుబడి రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అడవి శ్రీరాంపూర్ రైతులకు త్రిమూర్తుల సీడ్స్ వారి వరి విత్తనాల వల్ల మంచి లాభాలు చేకూరాయి. మొక్క 9095 సెంటీమీటర్ల ఎత్తు పెరిగి, సగటున 1012 పిలకలను కలిగి ఉంటుంది. తక్కువ పెట్టుబడితో అధిక బరువు వచ్చే ఈ రకం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించి, ఉత్తమ దిగుబడి సాధించిన రైతులను త్రిమూర్తి సీడ్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో రైతులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ పోతిపెద్ది రమారెడ్డి తోపాటు రైతులు పాల్గొన్నారు.

## తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు పరచాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి : భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య నిన్న జరిగిన పార్లమెంటు సమావేశాల చర్చలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను భారత్ పాక్ లా ఏర్పాటు తో పోల్చడం తెలుగు ప్రజలను అవమానపరిచినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదని సయ్యద్ సోహెల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏమి తేజస్వి సూర్య వచ్చిన పార్లమెంటు సీటు లాగను వారి తండ్రి ఆస్తి లాగానో తెలంగాణ రాష్ట్రం రాలేదని ఎందరో త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, తొలి దశ ఉద్యమంలో 369 మంది మలిదశ ఉద్యమంలో 1200 మంది ప్రాణత్యాగాలతోని తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని ఎందరో తల్లుల కడుపు కోత ఆక్రందన తేజస్వి సూర్యకు ఏం తెలుసని ఇలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని దీనికి బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నడ్డా బాధ్యత తీసుకొని తేజస్వి సూర్య పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు పర్చి బిజెపి పార్టీ నుంచి బహిష్కరించి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని సయ్యద్ సోహెల్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.ప్రజాక్షేత్రంలో తమ పతనానికి పునాది ఏర్పడుతుందని దీనిని గ్రహించాలని హెచ్చరించారు.

## ఆలయాల ఉత్సవాలకు మంత్రి అడ్లూరికి ఆహ్వానం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని పలు ఆలయాలలో నిర్వహించనున్న ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను శుక్రవారం ఆలయాల ధర్మకర్తల మండలి పక్షాన ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఈనెల 22 నుండి 30 వ తేదీ వరకు నిర్వహించే నరసింహా నవరాత్రోత్సవాలలో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ పూజారులు మంత్రి అడ్లూరికి ఆహ్వాన పత్రికను అందించారు. ధర్మారం మండలంలోని ఖిలా వనపర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు మంత్రికి అందించి ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2026 సంవత్సరం గాను రూపొందించిన పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీని ప్రారంభించారు.ఈ మేరకు శుక్రవారం అనంతరం ఇన్చార్జ్ ఎంపీడీవో, సర్పంచుల లతో కలిసి పంచాయతీ కార్యదర్శులు డైరీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో జగదీష్, అన్ని గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు,తదితరులున్నారు.

## 11వ సారి రక్తదానం చేసిన యువకుడు

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** అత్యవసర పరిస్థితిలో ఓ యువకుడు ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. మెట్‌పల్లి పట్టణంలోని కేశవ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న లావణ్య అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది.పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాత కోసం ప్రయత్నిస్తూ మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్‌ను సంప్రదించారు. సామాజిక సేవకుడు, ఉయ్యాల సుకుమార్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు దమ అంబేద్కర్‌కు తెలియజేశారు.సమాచారం ఒటనే స్పందించిన అంబేద్కర్ బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేశారు.

## శాతవాహన అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** శాతవాహన విశ్వవిద్యాలయానికి నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉపకులపతికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, పరిపాలనా వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై పరస్పరం చర్చించి విశ్వవిద్యాలయాన్ని విద్యా భోధన పరిశోధనలలో ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఆచార్య సతీష్ కుమార్, ఇతర విశ్వవిద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ హైవే–63 భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ ఎంక్వైరీ

### పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. ఎస్ లత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల గ్రామ పరిధిలోని నేషనల్ హైవే–63 వద్ద భూ సంబంధిత అంశాలపై శుక్రవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి.ఎస్ లత మాట్లాడుతూ ప్రత్యక్షంగా స్థలాన్ని సందర్శించి, సంబంధిత భూసమస్యలు, సరిహద్దులు రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. స్థానిక రైతులు భూ యజమానుల నుండి అభిప్రాయాలు, ఫిర్యాదులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూ రికార్డుల సరిదిద్దడం, అవసరమైన ధృవపత్రాల జారీ, చట్టబద్ధమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించి, పారదర్శకంగా సమర్థవంతంగా సేవలు అందించడానికి చర్యలు కొనసాగుతాయని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత తెలిపారు. జగిత్యాల రూరల్ ఎంపిడిఓ రమాదేవి,రెవెన్యూ అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ సభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర

### -బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**ప్రజాపక్షం/ జగిత్యాల :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాల బహిరంగ సభను అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అత్యంత నీచమైన కుట్రలకు పాల్పడుతున్నారని బాల్కొండ ఎమ్మెల్యే,మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు.జగిత్యాల పట్టణ శివార్లలో నేషనల్ హైవే (NH63) పై రోడ్డును తవ్వి పనులు చేపట్టిన ప్రాంతాన్ని BRS జిల్లా పార్టీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..ఈ నెల 20న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉందని, ఆర్మూర్ బాల్కొండ, కోరుట్ల, మెట్‌పల్లి వైపు నుంచి వచ్చే ప్రజలు, పార్టీ కార్యకర్తలు సభకు రాకుండా అడ్డుకోవడానికే ఉద్దేశపూర్వకంగా ఈ ప్రధాన రహదారిని తవ్వేయడం జరిగిందని ఆరోపించారు.పనులు ప్రారంభం కాకముందు నాలుగైదు రోజుల ముందుగానే జిల్లా పార్టీ ప్రెసిడెంట్ విద్యాసాగర్ రావు డైవర్షన్ రోడ్ ఏర్పాటు అనంతరమే రోడ్ కట్ చేయాలనీ కోరినా కూడా కుట్రపూరితంగా NH రోడ్డు మొత్తం కట్ చేసారు అని అన్నారు ఇక్కడ బ్రిడ్జి పనులు మంజూరై రెండేళ్లు కావస్తోందని అప్పటి నుంచి పనులు చేయకుండా, సరిగ్గా కేసీఆర్ సభకు రెండు రోజుల ముందే రోడ్డు కట్ చేయడం వెనుక ఉన్న దురుద్దేశం ఏంటని ప్రశ్నించారు. ఇది జగిత్యాల ఎమ్మెల్యే సంకుచిత స్వభావానికి నిదర్శనమని మండిపడ్డారు.ఒక సివిల్ ఇంజనీర్‌గా, మాజీ ఆర్ అండ్ బీ మంత్రిగా చెబుతున్నాను నేషనల్ హైవేపై పనులు చేసేటప్పుడు ముందుగా ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఇది కనీస నిబంధన అని పేర్కొన్నారు. కానీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలిసి కూడా కనీసం డైవర్శన్ ఇవ్వకుండా రోడ్డును పూర్తిగా మూసివేయడం దుర్మార్గమని విమర్శించారు.

# ప్రభుత్వ హామీలు అమలు అయ్యేదెప్పుడు.. ఉద్యోగుల కష్టాలు తీరేదెప్పుడో



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాయబ్ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టి జి ఈ జె ఏ సి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మొదటి దశలో మండల కేంద్రంలో నిరసన లో భాగం నేడు తెలంగాణ 2వ PRC ని శివశంకర్ కమిటీ నుండి తెప్పించుకొని 51% ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, 13వేల పైచిలుకు ఉన్న ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఏకమొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం రాకపోతే, మే 5న అన్ని జిల్లా కేంద్రాలు, మండలాల వద్ద నిరసనలు తెలియజేయడం తోపాటు మే 14న భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని జేఏసీ నాయకులు తెలిపారు. AEOలు భువనేశ్వర్,అయ్యోరి వినోద్, అజయ్, పంచాయతీ కార్యదర్శులు కట్కం లక్ష్మన్, నరేష్,MPDO ఆఫీస్ సిబ్బంది సూపరిండెంట్ రాణి మేడం,రవీందర్,మహేష్,MRO ఆఫీస్ సిబ్బంది వి. భాస్కర్ రెడ్డి, కే అనిల్,శ్రీనివాస్,గంగాధర్,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరి పాటించాలి ఎస్ఐ రవికుమార్

**ప్రజాపక్షం/ముత్తారం :** రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరి పాటించాలి అని ఎస్సై రవికుమార్ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామపంచాయతీ ఆవరణంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్, సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి ప్రజలకు రహదారి నియమాలపై కీలక సూచనలు చేశారు.

**నిబంధనలు తప్పనిసరి :** వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని ఎస్సై రవికుమార్ పేర్కొన్నారు.

**అప్రమత్తత అవసరం :** అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి ప్రమాదాలకు ప్రధాన కారణమని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం వల్ల ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు. గ్రామస్తుల బాధ్యత : సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని యువత బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ ,ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,ఎ ఎస్సై శ్రీనివాస్, వార్డు సభ్యులు దాసరి దామోదర్ గౌడ్,నరెండ్ల రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** టి జి ఈ జె ఎ సి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఉపాధ్యాయులు శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. జూన్ 2లోపు పి ఆర్ సి అమలు చేయడం,పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించడం, మే 1 నుండి హెల్త్ కార్డులు అమలు చేయడం, CPS రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ సమస్యలపై మండల తహసిల్దార్ బిఎస్ఎస్. వరప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉలిసే వెంకటేశ్వరరావు,బి. చిన్నయ్య, ఇమన్యుయల్, ఈగ శ్రీధర్, ఆర్.ఆర్. మహేష్, సిహెచ్. రాజేష్ ,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ,తదిరులు పాల్గొన్నారు.

# వ్యవసాయేతర ఎరువులను అడ్డదారి పట్టించినట్లు చర్యలు

### జగిత్యాల జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ అధికారులు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో పని చేయుచున్న అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వాజల నాయుడు శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి యూరియా వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించకుండా అరికట్టేందుకు జగిత్యాలలోని యాడ్ బ్లూ ఏజెన్సీ ఇతర ఫెర్టిలైజర్ దుకాణాలలో సంయుక్త తనిఖీలు నిర్వహించడం జరిగింది.వారి వెంట జగిత్యాల డివిజన్ వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్, జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి బి. వినీల,జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్,అర్బన్ మండల తహసీల్దార్ రామ్మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న 17 రోజుల హుండీ ఆదాయం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు నిర్వహించారు.17 రోజుల్లో వివిధ హుండీలలో భక్తులు వేసిన డబ్బులు 75 లక్షల,2వేల,126 రూపాయల నగదు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈ వో అంజనారెడ్డి తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏ ఈ ఓ హరిహర్నాథ్, స్థానాచారి కపిందర్ చారి,ప్రధాన అర్చకులు రామకృష్ణ,పర్యవేక్షకులు సునీల్ ,ఏసీ కార్యాలయం ఇన్స్పెక్టర్ రాజమౌళి ,ఏ ఎస్సై శ్రీనివాస్ లతో పాటుగా లలిత సేవట్రస్టు సేవ సమితి వారు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే సన్మానం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ఇటీవల మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన ఏలేటి రాంరెడ్డి,నూతన కార్యవర్గ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన స్థానం కలిగిన బార్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్,బార్ అసోసియేషన్ అభివృద్ధికి సంబంధించి ఎలాంటి వినతి పత్రాలు అందజేసినా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్‌లో హాస్పిటల్ సిబ్బంది అంబులెన్స్ డ్రైవర్స్,ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఆటో డ్రైవర్ల లతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం బైంసా టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.సాయి కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన నియమాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ముఖ్యంగా () వంటి అత్యవసర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.అంబులెన్స్ సిబ్బందికి ఎమర్జెన్సీ రెస్పాన్స్‌పై అవగాహన సిపిఆరవ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఫైర్ సిబ్బందికి ఎమర్జెన్సీ పరిస్థితుల్లో స్పందనపై అవగాహన రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటిస్తామని సిబ్బందితో ప్రయాణం చేయించడం సీట్ బెల్ట్ వినియోగం,ఓవర్ స్పీడ్ నియంత్రణ,డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది.అంబులెన్స్ సిబ్బంది,ఫైర్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం / కెరమేరి :** వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని సర్పంచ్ కుంరం మోతుబాయి ననేశ్వర్, ఎంపిఓ సాయిరాం గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఝరి బస్ స్టాప్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి వచ్చే ప్రయాణికులు, వ్యాపారస్తుల సౌకర్యార్థం దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండాకాలం ముగిసే వరకు చలివేంద్రాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని దాతలు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. అందుబాటులోకి వచ్చిన ఈ తాగునీటి సౌకర్యాన్ని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాంకిడిలో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**ప్రజాపక్షం / వాంకిడి :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఇంచార్జి ఎంపిడిఓ ఖాజా అజీబోద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్ దుర్గం మహేందర్ పేర్కొన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సమతా సైనిక్ దళ్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఔత్వన్ బుద్ధ విహార్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం వారు సంయుక్తంగా ప్రారంభించారు. కార్మికుల సౌకర్యార్థం తాగునీటి కేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం సమతా సైనిక్ దళ్ చేస్తున్న కృషిని కొనియాడారు. మానవతా విలువలను చాటే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా సంఘటకులు మార్షల్ దుర్గం సందీప్, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సామెల గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం / వాంకిడి :** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో అవసరమని డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్రే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని సామెల గ్రామంలో జాతీయ రహదారి పక్కన గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రయాణికులు ఎదుర్కొనే తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చోట్ల విస్తరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, సర్పంచ్ వాడ్గురే సంతోష్, ఉపసర్పంచ్ రేపాక నాగభూషణం, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీజీఈజేఏసీ మండల బాధ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ జే తిరుపతికి అందజేశారు. ఈ సందర్భంగా మండల బాధ్యులు జి యాదగిరి, కే సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ పిఆర్సీ కమిషన్ నివేదికను వెంటనే ప్రకటించి జూన్ 2లోపు అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడంతో పాటు ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సెప్టెంబర్ 1, 2004కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న 64 డిమాండ్లపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు రాకేష్, ఎం రాజకమలాకర్ రెడ్డి, గంగాభవాని, సీహెచ్ వెంకటేష్, బి మల్లన్న, సుజాత, ఐ సంతోష్‌కుమార్, పి సంతోష్, సతీష్, అబ్దుల్ ముక్తదీర్, డి శేఖర్, బి మల్లేష్, సాదీయా, సాయి మాధురి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్



**ప్రజాపక్షం / జన్నారం:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్‌లో నిర్వహించిన అరైవ్–అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడకూడదని, అతి వేగం ప్రమాదకరమని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం తరపున నగదు ప్రోత్సాహం, ప్రశంస పత్రాలు అందజేస్తారని ఎస్ఐ వివరించారు. అనంతరం డాక్టర్ ఉమాశ్రీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మొదటి గంట ఎంతో కీలకమని, ఆ గోల్డెన్ అవర్‌లో బాధితులకు వైద్యం అందితే ప్రాణాపాయం తప్పుతుందని వివరించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని డ్రైవర్లు, నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, జక్కు సుష్మ భూమేష్, ఉప సర్పంచ్ అప్పల జలపతి, పోలీస్ సిబ్బంది, తుకారాం, సురేష్, నరేందర్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఆనంద్ కుమార్

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ఉపాధి హామీ కూలీలపై అమలులో ఉన్న రెండు ఫోటోల విధానాన్ని వెంటనే రద్దు చేసి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బట్టుపల్లి, ఎన్‌జిఓ కాలనీ గ్రామాలకు సంబంధించిన దరిగం ఫారెస్ట్ పనిస్థలాలను ఆయన సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రెండు ఫోటోల విధానం వల్ల చాలామంది కూలీలకు పని దొరకకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 21న కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న చలో సబ్ కలెక్టర్ కార్యాలయం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తీవ్ర ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు పని స్థలాల్లో మంచినీరు, టెంట్లు వంటి కనీస సదుపాయాలు కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని విమర్శించారు. కూలి డబ్బులు సమయానికి అందక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, దూరాభారం వల్ల అవుతున్న ప్రయాణ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని కోరారు. పని స్థలాల్లో మెడికల్ కిట్లు, పనిముట్లు సమకూర్చాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముంజం ఆనంద్ కుమార్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## నేతకాని సమాజాన్ని విస్మరించడం అన్యాయం

**ప్రజాపక్షం / జన్నారం :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులాల వారీ జనగణనలో నేతకాని సమాజానికి సరైన గుర్తింపు ఇవ్వకపోవడంపై నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్‌సిటి ఛైర్మన్ సాయిని ప్రసాద్ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 12 లక్షల జనాభా కలిగిన నేతకాని సమాజం రాష్ట్రంలోని 40 నియోజకవర్గాల్లో ప్రభావం చూపే శక్తి కలిగి ఉందని, తమ సమాజాన్ని విస్మరించిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. హక్కుల సాధన కోసం నేతకాని కులస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి దశల వారీ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతకాని కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్లకుంట ప్రభుదాస్, నేతకాని విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి అల్లూరి వినోద్, పట్టణ కమిటీ అధ్యక్షులు దుర్గం వసంత్, నందనకారి మహేష్, దుర్గం లక్ష్మీరాజం పాల్గొన్నారు.

## ప్రాణాలు రక్షించేందుకు కృషి చేయాలి

**ప్రజాపక్షం / రెబ్బన :** అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) విధానం ఎంతో ఉపయోగపడుతుందని ఆసిఫాబాద్ ఎఎస్‌పి చిత్తరంజన్ పేర్కొన్నారు. అరైవ్–అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్య సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బందితో కలిసి సిపిఆర్ చేసే విధానాన్ని ప్రజలకు ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రమాదాల సమయంలో మొదటి గంట ఎంతో కీలకమని, సమయంలో బాధితులను ఆదుకోవాలని సూచించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రాహ్–వీర్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నవారిని ఆసుపత్రికి చేర్చి మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు. పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు జనాభా సేకరణపై శిక్షణ



**ప్రజాపక్షం / తిర్యాణి :** మండలంలోని ఉపాధ్యాయులకు జనాభా లెక్కల సేకరణపై ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఆర్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే ఈ శిక్షణకు మొదటి విడతలో 57 మంది ఉపాధ్యాయులు హాజరుకానున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణ పూర్తయిన తర్వాత రెండో విడతలో మిగిలిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జనాభా లెక్కలు ప్రభుత్వానికి అత్యంత కీలకమైన కార్యక్రమమని, ఎంపికైన ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి




తహసీల్దార్‌కు పిఆర్‌టియు టిఎస్ నేతల వినతి

**ప్రజాపక్షం / రెబ్బన :** టిజిఇ జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పిఆర్‌టియు టిఎస్ రెబ్బన మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. భోజన విరామ సమయంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన మెమొరాండంను తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల రవీందర్, మండల అధ్యక్షులు బత్తుల సదానందం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డు స్కీంను సమర్థవంతంగా అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపు కోసం నెలకు కేటాయించే నిధులను 700 కోట్ల నుండి 1000 కోట్లకు పెంచి, తక్షణమే బకాయిలు చెల్లించాలని స్పష్టం చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో జాప్యం చేయకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిజిఇజెఎసి నాయకులు, పిఆర్‌టియు టిఎస్ ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగుగూడలో తాగునీటి సౌకర్యం

**ప్రజాపక్షం / తిర్యాణి:** తిర్యాని మండలంలోని ఎదులపాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల నాగుగూడ గ్రామ తాగునీటి సమస్యకు సర్పంచ్ మడావి పార్వతి అంబారావు శాశ్వత పరిష్కారం కల్పించారు. గత ఎన్నికల సమయంలో గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు బోరుకు మోటారు అమర్చి, పది కుటుంబాలకు నల్లాల ద్వారా తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. శుక్రవారం ఈ సౌకర్యాన్ని ప్రారంభించిన సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తన బాధ్యతని, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామ పటేల్ మడావి సోము, గెడం శ్రీనివాస్, మడావి ఇస్రు పాల్గొన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా దొండ్ల గ్రామంలో ఉచిత ఎక్స్‌రే శిబిరాన్ని నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద ప్రజలకు ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించి వ్యాధి లక్షణాలు, నివారణపై అవగాహన కల్పించారు.సందర్భంగా డాక్టర్ పల్లవి మాట్లాడుతూ టీబీని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ప్రజలు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరంతర వైద్య సేవలు అందాలి



ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : హీమోఫీలియా బాధితులు సమయానికి వైద్య సేవలు పొందాలని, వీరికి క్రమం తప్పకుండా వైద్య సేవలు ఎంతో ముఖ్యమని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ హీమోఫీలియా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ / ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని మెడికల్ కాలేజీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు హీమోఫీలియా వ్యాధి గురించి అవగాహన కల్పిస్తు, ముందస్తు గుర్తింపు, సరైన నిర్ధారణ తగిన చికిత్స ద్వారా సమస్యలను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ కిషోర్ కుమార్, హీమోఫీలియా నోడల్ ఆఫీసర్ డాక్టర్ పవన్ హీమోఫీలియా బాధితులు, మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరసన ప్రదర్శన



ప్రజాపక్షం/ముప్కాల్ : తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ముప్కాల్ మండల కేంద్రంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. టీజీఈజెఏసీ పిలుపు మేరకు పీఆర్టీయు టీఎస్ ముప్కాల్ మండల శాఖ తరపున ఉపాధ్యాయ సంఘాలు, ఐకెపి, రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో కలిసి తహసీల్దార్ ముంతాజుబుద్దీన్‌కు ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, కొండ్రు నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరేందర్, శ్రీనివాస్, లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యాయులు, ఐకెపి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# టిజిఈజెఏసి ఆధ్వర్యంలో నిరసన

ప్రజాపక్షం/భీమ్‌గల్ : టీజీఈజెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలకేంద్రంలో ఉద్యోగ జెఏసి ఆధ్వర్యంలోమధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నాలుగు ప్రధాన డిమాండ్లపై మధ్యాహ్నభోజన విరామ సమయంలో నిరసన చేస్తూ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఉద్యోగ సంఘ నాయకులు సంతోష్ కుమార్, శ్రీనివాస్, మల్లేష్, ఈశ్వర్, రమణ, భూమేశ్వర్, రమేష్, ప్రిన్స్, నరేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కంకర తేలి గుంతలమయంగా రోడ్డు



## నూతన రహదారి నిర్మించాలని గ్రామస్థుల డిమాండ్

ప్రజాపక్షం/ తలమడుగు : తలమడుగు మండలం బరంపూర్ గ్రామం నుండి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా సకినాపూర్ వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైంది. రోడ్డు కోతకు గురై కంకర తేలడంతో వాహనదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో కొండపై ఉన్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి నిత్యం భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అలాగే సకినాపూర్ ప్రజలు వివిధ పనుల నిమిత్తం బరంపూర్ గ్రామానికి ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో రాత్రి సమయంలో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, కంకరపై వాహనాలు స్లిప్ అయి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తలమడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు బరంపూర్, నందిగామ, పల్లి (కే), పల్లి (బి), దేవాపూర్, లచ్చంపూర్ గ్రామాల ప్రజలు ఈ మార్గాన్నే వినియోగిస్తారు. ఇక్కడ బీటీ రోడ్డు నిర్మిస్తే భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్థులకు రవాణా కష్టాలు తీరుతాయని వారు పేర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చిన ప్రజా ప్రతినిధులు, ఇప్పుడు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే నూతన రహదారి నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కొత్త సెక్యూరిటి గార్డుల నియామకాన్ని నిలిపివేయాలి

## పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్ కు మెమోరాండం అందజేత



ప్రజాపక్షం / రెబ్బన : సింగరేణిలో కొత్తగా చేపడుతున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల నియామకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గార్డులు పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్ కు మెమోరాండం అందజేశారు. జీఎం అందుబాటులో లేకపోవడంతో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో గతంలో ఉన్న 124 సెక్యూరిటీ గార్డ్ పోస్టులను 120కి తగ్గించి అదనంగా కొత్త వారిని నియమించడం వల్ల పాత వారి ఉపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 120 పోస్టులకు గాను 160 మంది పని చేస్తున్నారని, దీనివల్ల నెలలో కనీసం 19 రోజులు కూడా పని దొరకడం లేదని పేర్కొన్నారు. వేతనాలు పెరగక ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని, ఇప్పుడు మరింత మందిని తీసుకుంటే పరిస్థితి ఇంకా దిగజారుతుందని తెలిపారు. పోస్టుల సంఖ్య పెంచకుండా కొత్త రిక్రూట్‌మెంట్ చేయడం సమంజసం కాదని, దొంగచాటుగా ఉద్యోగాల్లో నియమించుకోవడాన్ని సహించబోమని హెచ్చరించారు. నియామకాలు నిలిపివేయకుంటే ఆందోళన బాట పడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దం వెంకటేష్, బి రాజశేఖర్, ఎం జాక్సన్, కోట కేశవ్, జాడి వెంకటేష్, సిహెచ్ శంకర్, సాగర్ గౌడ్, గడిపల్లి రాజశేఖర్, గాడి శ్రీనివాస్, డి రవికుమార్, జాడి కిషన్, పెద్ది వెంకటేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఖబడ్దార్

## డీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సయ్య

ప్రజాపక్షం/ఆర్మూర్ : బీజేపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయాన్ని భారత్‌పాకిస్తాన్ పర్యటనతో పోల్చుతూ మాట్లాడటం తీవ్రంగా ఖండించదగినదని డీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ పస్క నర్సయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించటం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య పోరాటాల చరిత్రను తక్కువ చేసి మాట్లాడటమే అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రం అనేది దశాబ్దాల పాటు జరిగిన ప్రజా ఉద్యమాల ఫలితం, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ప్రజాసంఘాలు కలిసి చేసిన త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధ్యమైంది. ఈ చారిత్రక ఉద్యమాన్ని విభజనతో పోల్చటం తెలంగాణ ప్రజల త్యాగాలను అవమానించడం తప్ప మరొకటి కాదన్నారు. బీజేపీకి ఇది మొదటిసారి కాదు సందర్భం వచ్చినప్పుడల్లా తెలంగాణపై విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ ప్రజలపై పదేపదే విమర్శలు చేయటంతో భారతీయ జనతా పార్టీ నాయకులు రాజకీయ లాభాల కోసంప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రాంతాయ భావోద్వేగాలతో రాజకీయాలు చేయటం మానుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపర్చే ఎవరైనా ఎలాంటి వ్యాఖ్యలైన తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

# పిఆర్సి ప్రకటించాలని ఉపాధ్యాయుల నిరసన



ప్రజాపక్షం / తిర్యాణి : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 51 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సి ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు పూర్కా ఉద్ధవ్ డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండలంలోని గిన్నెధరి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేసి డిఏలను మంజూరు చేయాలని కోరారు. సిఆర్టి ఉపాధ్యాయులకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేస్తే దశల వారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నైతం కృష్ణరావు, రాథోడ్ రవీందర్, మడావి గోపాల్, వెడ్మ యశ్వంత్ రావు, కూద్మెత అనంత్, ఆడా వెంకటేష్, పెందూర్ గంగారాం, జాదవ్ ప్రఫుల్, నైతం లచ్చు, అవినాష్, శ్రీనివాస్, కోవా తార, మడావి సావిత్రి పాల్గొన్నారు.

# వృత్తి విద్యలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

## జిల్లా స్థాయిలో ఎం శృతి, సనఫ్ జరీన్ ప్రథమ స్థానం

ప్రజాపక్షం / కాగజ్ నగర్ : కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వృత్తి విద్యా విభాగంలో అద్భుత ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాలు దక్కించుకున్నారని ప్రిన్సిపల్ సిహెచ్ కల్యాణి తెలిపారు. ఏప్రిల్‌లో విడుదలైన ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం శృతి జిల్లా ప్రథమ స్థానం సాధించగా, మొదటి సంవత్సరం విద్యార్థిని సనఫ్ జరీన్ కూడా జిల్లాలో అగ్రస్థానంలో నిలిచినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థినులను ప్రిన్సిపల్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ విజయం జిల్లాకు గర్వకారణమని, ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. లెక్చరర్ సయ్యదా ఫిర్దౌస్ ఫాతిమా మాట్లాడుతూ విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇదే రీతిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కల్యాణి, లెక్చరర్ సయ్యదా ఫిర్దౌస్ ఫాతిమా, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కూలీలు ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి



ప్రజాపక్షం / వాంకిడి : వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు సూచించారు. శుక్రవారం మండలంలోని సరండి గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన సందర్శించారు. ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు కూలీలు తలకు తప్పనిసరిగా రుమాలు లేదా గుడ్డ కట్టుకోవాలని తెలిపారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూలీల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధితో పాటు భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రావణ్ కుమార్, ఈసీ మోసిన్, టీఏ నరేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఎఫ్ఏ శంకర్, సీనియర్ మేట్ జాడే రాజ్ కుమార్, కూలీలు పాల్గొన్నారు.

# 14ఏళ్ల లోపు బాలికలందరికి హెచ్‌పీవీ వ్యాక్సిన్

ప్రజాపక్షం/ఎడపలి : క్యాన్సర్ రహిత సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ ను 14ఏళ్ల లోపు బాలికలందరూ తప్పనిసరిగా వేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజశ్రీ పిలుపునిచ్చారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ప్రపంచ హిమోఫిలియో దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో హిమోఫిలియో వ్యాధి లక్షణాలు, దాని వల్ల కలిగే అనర్థాలు, తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ టీకా వేయించుకున్న వారికి భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు ఉండదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి లక్షణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహార లోపం తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. నీరు, గాలి ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సమత, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఎల్లమ్మ..



ప్రజాపక్షం/సారంగాపూర్ : గౌడ్ సంఘం ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో అమ్మవారి విగ్రహంతో ఇంటింటికి వెళ్లి అమ్మవారి దీవెనలు అందించారు.కరీంనగర్ జిల్లా నుండి వచ్చిన కళాకారులు ఊరేగింపు సందర్భంగా నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని ఆకర్షించారు. మంగళవారం వరకు కొనసాగే ఉత్సవాలలో నూతనంగా నిర్మించిన ఆలయ సన్నిధిలో వివిధ కార్యక్రమాలతో పాటు ఎల్లమ్మ కల్యాణం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. చివరి రోజున పోతురాజుల విన్యాసాలు, జంతు బలి, మహా అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు

## హెచ్‌ఎల్‌బి ఫీల్డ్ పురోగతిపై సమీక్ష



ప్రజాపక్షం/బోధన్ : నిజామాబాద్ జిల్లా చందూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శుక్రవారం సందర్శించారు. అనంతరం ఆయన హెచ్ఎల్‌బీ సంబంధిత ఫీల్డ్ కార్యకలాపాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ చందూర్ తహసీల్దార్‌కు పలు సూచనలు జారీ చేశారు. భూ భారతి ఫైళ్లను బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని, ఎన్‌ఎఫ్‌బిఎస్ దరఖాస్తులను సంబంధిత ఫైళ్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి తదుపరి చర్యల కోసం అప్పగించాలని సూచించారు.

## వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా నిరుపేదలకు అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఐబి చౌరస్తాలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన నిర్వహించారు. గత ఆరు సంవత్సరాల నుండి అమావాస్య సందర్భంగా దాతల సహకారం తో దాదాపు ఐదు వందల మంది నిరుపేదలకు అమావాస్య సందర్భంగా అన్నప్రసాదంను అందజేస్తున్నారు. శుక్రవారం కేశెట్టి రమేష్ కుటుంబసభ్యుల సహకారంతో దాదాపు ఐదు వందల మందికిపైగా నిరుపేదలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించే వాసవిక్లబ్స్ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్, క్యాబినెట్ సెక్రటరి సేవ కేశెట్టి వంశీకృష్ణ, కోశాధికారి కొంకుముట్టి వెంకటేష్, జోన్ చైర్మన్లు ఇరుకుల్ల సూర్యనారాయణ, పడకంటి శ్రీనివాస్, వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా వైద్య సిబ్బంది అప్రమత్తం

డిఎంఅండ్‌హెచ్ఓ రాజశ్రీ



ప్రజాపక్షం/ఎడపల్లి: జిల్లాలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, దీనిపై మండల స్థాయి వైద్య సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజశ్రీ ఆదేశించారు. శుక్రవారం ఆమె నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అలాగే నూతనంగా నిర్మించబోయే హెల్త్ సబ్ సెంటర్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప, బయటకు రాకూడదని సూచించారు. వడదెబ్బకు గురయ్యే రోగులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క సిబ్బంది ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఎడపల్లిలో కొత్తగా నిర్మించబోయే హెల్త్ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రాంచందర్, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ సమత, మండల వైద్యాధికారి డాక్టర్ వినీత్ కుమార్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



ప్రజాపక్షం/ సిరికొండ : ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్, మండల అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ డిమాండ్ చేశారు. టిజిఇజెఎసి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్యవేదిక పిలుపు మేరకు శుక్రవారం ఇచ్చోడ మండల జెఎసి ఆధ్వర్యంలో నిరసన తెలిపి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు సంబంధించిన అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను జూన్ 2వ తేదీలోపు సమర్పించాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, పెన్షనర్ల పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం త్వరితగతిన స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుభాష్, ప్రసాద్ రాజ్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ కలెక్టరేట్ ఎదుట టిజిఇజెఎసి నిరసన



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయులు,కార్మికులు,పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం టిజీఈ జెఏసీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.టిజీఈ జెఏసీ కేంద్ర సంఘం చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఉదయం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.అనంతరం మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కి సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి బాధ్యతలు ఎంసీ లింగన్న,జుట్టు గజేందర్,జిల్లా చైర్మన్ వెలుమల ప్రభాకర్ మాట్లాడుతూ ..ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వైఖరిని వీడాలని కోరారు.ప్రధానంగా 51 శాతం ఫిట్మెంట్‌తో కూడిన రెండవ పిఆర్సీని జూన్ 2వ తేదీ లోపు అమలు చేయాలని,అలాగే ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు అందించేలా మే 1వ తేదీ నుండి ఈహెచ్ఎస్ విధివిధానాలను రూపొందించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు,పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 13 వేల కోట్ల రూపాయల బిల్లులను ఏకమొత్తంగా చెల్లించి వారిని ఆర్థిక భారం నుండి తప్పించాలని కోరారు.వీటితో పాటు పెండింగ్‌లో ఉన్న మరో 64 డిమాండ్లను పరిష్కరించని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో టిజీఈ జేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్ పి.గంగారెడ్డి,అడిషనల్ సెక్రటరీ జనరల్ నరేంద్ర బాబు,కో చైర్మన్ జె.లక్ష్మణ్,నాయకులు డి.రమేష్,కుడాల రవికుమార్,రవికాంత్,శంకర్ విజయ్ కుమార్,దేవేందర్,కృష్ణారావు,హరి ప్రసాద్,మహేంద్ర చారి,సత్యపాల్‌రెడ్డి,గడ్డం శ్రీనివాస్,వై అశోక్ కుమార్,జవాదు హుస్సేన్ బి.రవి భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క దాడిలో నలుగురికి గాయాలు



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. పిచ్చి కుక్క జనాలపై దాడి చేస్తూ కనబడ్డ వారిని కరిచేస్తూ తీవ్ర ఆందోళన కలిగించింది. పిచ్చి కుక్క దాడిలో ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఏకంగా నలుగురి గాయపడ్డారు. గాయపడ్డ వారిని నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గ్రామంలో శుక్రవారం ఆడుకుంటున్న పిల్లలపై ఒక్కసారిగా పిచ్చి కుక్క దాడితో కాలనీ వాసులు హతాశయులయ్యారు. ఇండ్లలో ఉన్న వారిపై సైతం కుక్క దాడి చేయడంతో కోలరాజు, డి.అజయ్ అనే చిన్నారులు, షేక్ శేరు అనే యువకుడు, జింగ నాగవ్వ అనే వృద్ధురాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, విచ్చల విడిగా తిరుగుతూ జనాలను భయాందోళనకు గురి చేస్తూ తరుచుగా పిచ్చి కుక్కలు దాడి చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు స్థానికులు. గ్రామ శివారు ప్రాంతంలో కోళ్ల, మేకల వ్యర్థాలను విచ్చల విడిగా పారవేయడం వల్ల కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉందని చిన్నారులపై కూడా కుక్కలు దాడి చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. అయినప్పటికీ గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని గాయపడ్డ వారు స్థానికులు కోరుతున్నారు.

# మెరిట్ విద్యార్థులకు సత్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన మెరిట్ వాసవిక్లబ్ సభ్యుల విద్యార్థులకు త్వరలో సత్కరించనున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ పడకంటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని వాసవిక్లబ్‌ల సభ్యుల పిల్లలు ఇటీవల విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసిలో 450 మార్కుల, బైపిసిలో 425, సిఇసిలో 480, ఎంఇసిలో 450 మార్కులకుపైగా వచ్చిన వారిని, ఇంటర్ రెండవ సంవత్సరంలో 980 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులను గుర్తించి సత్కరించనున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని అన్ని వాసవిక్లబ్‌ల సభ్యుల పిల్లలకు మెరిట్ వచ్చిన వారు తమ విద్యార్థుల సర్టిఫికెట్, ఫోటోను 9848164419 నంబర్ వాట్సప్‌కు పంపించి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

టిజిఇజెఎసి డిమాండ్



ప్రజాపక్షం/ మావల: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీజీఇజెఎసి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం రెండో పీఆర్సీ నివేదికను తెప్పించి, జూన్ 2వ తేదీలోపు అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేసి పెన్షనర్ల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ కన్వీనర్ శివకుమార్, కో కన్వీనర్ నవీన్, నాయకులు కృష్ణ, సతీష్, చంద్రశేఖర్, కిష్టన్న, అశోక్, రవి, లక్ష్మ రెడ్డి పాల్గొన్నారు.

# గంజాయి తగుతూ పట్టుబడ్డ యువకుడు

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలోని వారసంత షెడ్డులో గంజాయి తాగుతున్న ఓ యువకుడిని పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఎడపల్లి వారసంత ప్రాంతంలోని ఓ షెడ్డులో ఒక వ్యక్తి గంజాయి సేవిస్తున్నాడనే సమాచారం పోలీసులకు అందింది. ఈ మేరకు పోలీసులు అక్కడికి చేరుకోగా, అనుమానస్పద స్థితిలో ఉన్న ఒక వ్యక్తిని గమనించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో సదరు వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఖద్దం నవీన్ రెడ్డి(30)గా గుర్తించారు. పట్టుబడిన సమయంలో అతను పూర్తి మత్తులో ఉన్నట్లు పోలీసులు గమనించారు. తాను గంజాయి సిగరెట్లు తాగినట్లు నిందితుడు స్వచ్ఛందంగా అంగీకరించాడు. కొద్దిరోజుల క్రితం బోధన్ లోని ఆచన్‌పల్లి ప్రాంతం నుంచి స్వల్ప పరిమాణంలో గంజాయిని కొనుగోలు చేసినట్లు నిందితుడు తెలిపాడు. ఆ గంజాయిని అప్పుడప్పుడు సిగరెట్లలో కలుపుకొని సేవిస్తున్నట్లు ఒప్పుకున్నాడు.అనంతరం అతడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి నిషేధిత పదార్థాలు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/తానూర్ :మండల కేంద్రంలో శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఫారూఖ్ ,సొసైటీ సీఈఓ సాయరెడ్డి,మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్,ఏఎంసీ డైరెక్టర్ మౌళాఖాన్,బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మీన్ రెడ్డి,బండారే సాయినాథ్,సచిన్ ఫటాక్ జింక ల్యారవ మాధవ్ రావ్,పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రైతన్న జీవితం అంధకార బంధురం

### మార్కెట్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయని పాలకవర్గం



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** గత కొద్ది రోజులుగా ప్రభుత్వం మొక్కజొన్న కునాలని ఆందోళన చెందిన రైతులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అనంతరం వాటి నిర్వహణ, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో పాలకవర్గం విఫలమైందన్న విమర్శలు ఎదుర్కొంటుంది.రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంటను అమ్ముదామని కొనుగోలు కేంద్రాలను తీసుకువస్తే తగు సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రైతులు.. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో గత ఐదు రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ప్రారంభించగా రైతులు మొక్కజొన్న పంటను తీసుకువచ్చి రాశులుగా పోస్తున్నారు. తమ టోకెన్ నెంబర్ వచ్చేవరకు వేచి చూడాల్సిన రైతులు రాత్రి వేళల్లోనూ కాపలాగా ఉంటున్నారు.వీరికి తాగునీరు,విద్యుత్ దీపాలు ఇటు అధికారులు గానీ,అటు చైర్మన్ తో పాటు పాలకవర్గం గానీ ఏర్పాటు చేయలేక పోయారు.ఈ వ్యవసాయ కమిటీకి చైర్మన్ ఉన్నా లేనట్టుగానే ఉందని,మార్కెట్లోని సమస్యలు ఎవరు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు మార్కెట్లో అవసరమైనటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కొరుతున్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో నెల రోజులుగా చలివేంద్రం



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** సేవా కార్యక్రమాలకు ముందు వరుసలో నిలుస్తున్న మంచిర్యాల వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గత నెల అమావాస్య రోజున ప్రారంభమైన చలివేంద్రం నిరాటంకంగా శుక్రవారం నాటికి నెల రోజులు గడిచింది. మంచిర్యాల వాసవిక్లబ్ అధ్యక్షుడు వెనిశెట్టి రాఘవేంద్ర దాతగా ఉంటు గత నెల రోజుల నుండి మంచిర్యాల ఐబి చౌరస్తాలో చల్లని మినరల్ వాటర్‌ను పట్టణ ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు ఈ చలివేంద్రంలో చల్లని మినరల్ వాటర్‌ను పాదచారులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే రోగులు, వారి బంధువులకు, చుట్టు పక్కల ఉన్న వ్యాపారులకు, వేసవి లో తప్పనిసరిగా బయటకు వచ్చే వారికి ఈ చలివేంద్రం ద్వారా మంచినీటిని అందజేస్తున్నారు. తన కుటుంబసభ్యుల సహకారం, వాసవిక్లబ్ నాయకుల సహకారంతో ఈ నెల రోజులే కుండా వేసవి కాలం మొత్తం అవసరమైన వారికి చలివేంద్రం ద్వారా మంచినీటిని అందజేస్తామని ఈ సందర్భంగా వాసవిక్లబ్ అధ్యక్షుడు వెనిశెట్టి దివ్య రాఘవేంద్ర తెలిపారు.

## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



**ప్రజాపక్షం/బోధన్:** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రూల్స్ పాటిస్తే ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, ట్యాక్సీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో ఆరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటనారాయణ మాట్లాడుతూ.. టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్ట్ పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డుపై ప్రమాదాలు జరిగితే గాయపడ్డ వారిని తక్షణమే హాస్పిటల్లో చేర్పిస్తే కేంద్ర ప్రభుత్వం సహాయం చేసిన వారికి 25వేల రూపాయల పారితోషికం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హబీబ్ ఖాన్, పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది చందరర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోసం పోరాటం




**ప్రజాపక్షం/కుంటాల :** నూతన పెన్షన్ విధానం అమలు చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని సిపిఎస్ ఉపాధ్యాయ, ద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారావు పేర్కొన్నారు.రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.స్థానిక ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడారు.15 సంవత్సరాలుగా సిపిఎస్ రద్దు కోసం పోరాడుతున్నామని కొన్ని సమస్యలు సాధించామని,త్వరలోనే పూర్తిస్థాయి పెన్షన్ను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు కారుణ్య నియామకం, కుటుంబ పెన్షన్ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు పంచాయతి సెక్రటరీల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉమేష్, రాజబాబు, నవీన్ ల్, సతీష్, యశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టియు ఎగ్జిక్యూటివ్ ఇసిగా దండు స్వామి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** టియు పాలక మండలి సభ్యునిగా జీజీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దండు స్వామి ఎంపికైన సందర్భంగా టియు ఉపకులపతి యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరిలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీసీటీఏ సంఘం జిల్లా అధ్యాపకులు దండు స్వామిని ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ ఆచార్య రామ్మోహన్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ ఎస్.రంగరత్నం, సంఘం అధ్యక్షులు లింగన్న, అధ్యాపకులు రామస్వామి, పెద్దన్న, అంబర్‌సింగ్, ముత్తెన్న, సతీష్, బాబురావు, జయప్రసాద్, భరత్‌రాజ్ పాల్గొన్నారు.

# వేసవిలో స్ట్రోక్ ప్రమాదం పెరుగుతోంది

### డాక్టర్ మోసిన్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతలు, డీహైడ్రేషన్ కారణంగా శరీరంతో పాటు మెదడు ఆరోగ్యంపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఎక్కువగా ఉందని న్యూరో ఫిజిషియన్ డాక్టర్ మోసిన్ తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, బీపీ, షుగర్, హృదయ సంబంధిత వ్యాధులున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో శరీరంలో నీటిలోపం ఏర్పడటంతో మెదడుకు సరిప రక్తప్రసరణ తగ్గి తలనొప్పి తల తిరగడం, అలసట, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయని తీవ్రమైన పరిస్థితుల్లో హీల్ స్ట్రోక్ బ్రెయిన్ స్ట్రోక్ వంటి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తే అవకాశముందన్నారు. ఎండలో వెళ్లేటప్పుడు టోపీ, గొడుగు, ఉపయోగించాలన్నారు. తేలిక పాటి పోషకాహారం పండ్లు, కొబ్బరినీరు, మజ్జిగ తీసుకోవాలని, కాఫీ, టీ, ఆల్కహాల్ వంటి పానీయాలను తగ్గించాలని, బీపీ, షుగర్ ఉన్న వారు మందులు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. సరిపడ నిద్ర తీసుకోవటం ఎంతో అవసరమన్నారు. వేసవిలో చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద సమస్యలను నివారించవచ్చని తెలిపారు.

## ఉపాధి హామీ పనుల సద్వినియోగం

### డిఆర్‌డిఒ పిడి విజయలక్ష్మి

**ప్రజాపక్షం/తానూర్ :** ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఒ పిడి విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన తానూర్ లో స్థానిక సర్పంచ్ జాదవ్ సుగంధ బాయి మాధవరావు పటేల్‌తో కలిసి ఆమె ఉపాధి హామీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఫరూఖ్, పంచాయతీ కార్యదర్శి షఫీ, రమణ గౌడ్, గంగాధర్, వార్డు మెంబర్స్ పవార్ సాయినాథ్, వాజీద్, రాంప్రసాద్, పవార్ అంబదాస్, సుభాష్, సాయినాథ్, పోశెట్టి, ఉపాధి హామీ సిబ్బంది,కూలీలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణ ఉద్యోగుల జెఎసి డిమాండ్



**ప్రజాపక్షం/బోథ్ :** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా బోథ్ తహసీల్దార్ కు శుక్రవారం వినతి పత్రం జేఏసీ ప్రతినిధులు అందించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను,సత్వరం పరిష్కరించాలని కోరారు.టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి,సెక్రటరీ జనరల్ వొడ్నాల,పి.ఆర్.టు,యూ నాయకులు ఆర్.టి.వి.ప్రసాద్,సాంగ్ స్వామి,రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు,నేటికి పెండింగ్‌లో నే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అన్నారు. జూన్ 2వ తేదీ నాటికీ ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు.2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లీయర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బోథ్ మండల తపస్ అధ్యక్షుడు ప్రకాష్,సొనాల మండల అధ్యక్షుడు సెర్పూర్ శ్రీనివాస్‌లు,రెవెన్యూ శాఖ,అటవీ శాఖ అధికారులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు రావుల శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎఆర్‌పి క్యాంప్‌లో వివాహిత అదృశ్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** మండల పరిధిలోని ఎఆర్‌పి క్యాంప్ గ్రామానికి చెందిన మంజెల హన్మవ్వ(39) అనే వివాహిత అదృశ్యమైనట్లు పోలీసులకు బాధిత కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాధితురాలి కుమార్తె ద్యావర్ల స్వప్న ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్వప్న భర్త నెల రోజుల క్రితమే మరణించడంతో ఆమె ప్రస్తుతం తన తల్లిదండ్రుల వద్దే ఉంటోంది. ఈ నెల 6వ తేదిన ఉదయం స్వప్న తల్లి హన్మవ్వ కూలీ పని కోసం నిజామాబాద్‌కు వెళ్లింది. అదేరోజు రాత్రి సమయంలో ఒక గుర్తు తెలియని నంబర్ నుంచి హన్మవ్వ తన కూతురికి ఫోన్ చేసి, పని ఎక్కువగా ఉండటం వల్ల ఈ రాత్రికి ఇంటికి రాలేనని చెప్పింది. అయితే మరుసటి రోజు ఉదయం కూడా ఆమె తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాల్లో, తెలిసిన వారి వద్ద వెతికినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తల్లి జాడ తెలియకపోవడంతో కుమార్తె స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి: రావుల రంగారెడ్డి

**ప్రజాపక్షం/ముథోల్ :** రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి అనేక పథకాలను అమలు చేస్తోందని మండల కాంగ్రెస్ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి అన్నారు.శుక్రవారం మండలం ఎడ్‌బిడ్ గ్రామంలో ఇటీవల మరణించిన రైతు కటుంబ సభ్యులకు రూ.5 లక్షల రైతు బీమా చెక్కును అందజేశారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు ప్రభత్వం ముందుకెళ్తోందని వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జగదీష్, గ్రామ సర్పంచ్ రాంచందర్ రెడ్డి,కుంటాల మత్తన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్ల నియామక సమావేశం

### పార్టీ బలోపేతమే లక్ష్యమని రాంకిషన్ రెడ్డి పిలుపు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** ఉమ్మడి దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకుల బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై కీలక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి రాంకిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రాంకిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు బూత్ స్థాయిలో పక్కా ప్రణాళికలతో ముందుకు సాగాలని ఏజెంట్లకు సూచించారు.గ్రామీణ స్థాయిలో పార్టీ కేడర్ ను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన



కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిన్నారెడ్డి,అశోక్ రాథోడ్, సుధన్, మహేష్ రెడ్డి, కృష్ణా రెడ్డి, జాన్, సత్యం తదితరులు పాల్గొని పార్టీ బలోపేతానికి తమ వంతు మద్దతు ప్రకటించారు.బూత్ స్థాయి ఏజెంట్ల నియామక ప్రక్రియను పారదర్శక నిబద్ధతతో పూర్తి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## ఉద్యోగ జెఎసి ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాపక్షం/ నేరడిగొండ:** మండలంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. పీఆర్టీయూ నాయకులు గంగాధర్, బిక్కులాల్ నేతృత్వంలో ఉద్యోగులు తమ సమస్యలపై గళమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ పీఆర్సీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకులు పెద్దలు, వివిద శాఖల అధికారులుపాల్గొన్నారు.